# శాంతియుతంగా పండగ జరుపుకోవాలి

- ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరి
- మట్టి విగ్రహాలు చిన్న విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వండి
- యువత ఖర్చులు ఆదా చేయండి
- మీ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి
- యువకులు సమాజసేవలో ముందుండాలి
- డీజీలకు అనుమతి లేదు.
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- ఎస్సై రంజిత్ రెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 22 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల యువజన సంఘాలకు వినాయక మండప నిర్వహకులకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన ఎస్ఐ రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా ఎస్ఐ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి నిర్వహించుకోవాలి అన్నారు.. వినాయక మండప ఏర్పాటుకు ఆన్లైన్లో అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు ని వినాయక చవితి మూడు రోజుల ముందు స్థానిక స్టేషన్లో అందించాలన్నారు డీజే కు హనుమతు లేదన్నారు . వీలైనంత మేరకు మట్టి విగ్రహాలు , చిన్న విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యువత వినాయక చవితి పేరా దుబారా ఖర్చు చేయకుండా ఖర్చు ఆదా చేసి తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో ఎంతో ఉపయోగముంటుంది అన్నారు. మండపాల వద్ద విద్యుత్ అనుమతి పొందాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదు వస్తే సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆన్లైన్లో నమోదు చేసిన నిమజ్జనం తేదీన నిమజ్జనం కచ్చితంగా చేయాలన్నారు. ఎక్కువ మండపాలు ఉన్నచోట సీరియల్ పాటించాలన్నారు. పోలీసులకు ముందస్తు సమాచారం అందిస్తే నిమజ్జనం రోజున బందోబస్తు కల్పిస్తామన్నారు. నిబంధన లను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండి ప్రశాంతంగా పండగ వాతావరణం లో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు . మండపం వద్ద తప్పనిసరిగా ఇద్దరు కాపలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,వివిధ గ్రామాల యువకులు మండప నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు..

# పేదల సంక్షేమం కోసం పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



**కొల్చారం ఆగస్టు 22 (సిరి న్యూస్):** పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి తెలిపారు శుక్రవారం కొల్చారం మండలం రంగంపేట శ్రీశ్రీ మాదానంద స్వామి ఆశ్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం రంగంపేటలో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి బాటలో నడిపిస్తుందని తెలిపారు శ్రీ శ్రీ మాధవ నంద స్వామి కృపతో రైతులు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఉంటారని శనివారం అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ కాంగ్రెస్ నాయకులు గజిని వెంకట్ గౌడ్ రవీందర్ గౌడ్ రమేష్ తో పలువురు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి సహాయం చేస్తా

- కాంగ్రెస్ యువ నాయకుడు నెల్లి రాజు



**కొల్చారం ఆగస్టు 22 ( సిరి న్యూస్) :** రాంపూర్ గ్రామ అభివృద్ధి కోసం నా వంతు సహాయం చేస్తానని గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వెల్లి రాజు తెలిపారు శుక్రవారం గ్రామంలో అన్ని వార్డుల లో దోమల గడ్డి మందు పిచికారి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు వైరల్ ఫీవర్ రాకుండా మురుగు కాలువల పక్కన గడ్డి కి మందు పిచికారి చేశారు గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే తన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో బాలరాజు గురు ప్రసాద్ అనిల్ శ్రీను మనోహర్ మల్లేశం పాల్గొన్నారు.

# నానో యూరియాతో ప్రయోజనాలు

- నానోతో పర్యవరణ పరిరక్షణ
- నేలకు, పంటకు మేలు
- రైతుల్లో చైతన్యం రావాలి
- రైతులు నానో యూరియా వైపు మొగ్గుచూపాలి
- మండల వ్యసాయాధికారి హరి ప్రసాద్



**చేగుంట ఆగస్ట్ 22 (సిరి న్యూస్) :** నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవాయాధికారి హరి ప్రసాద్ అన్నారు.. చెగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రైతు సిద్ధిరాములు తో నానొ యూరియా డేమో ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కరిణిగా ఉన్న నానో యూరియాని రైతులు వాడాలి, నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు, నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా,నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు.. సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ ,కాలుష్యం, భూగర్భ,జల వనరులకు,ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు.. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తయన్నారు.. సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి,వాతావరణంలోకి విడుదలై,పర్యావరణానికి హాని చేస్తుందని.రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని... నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని వ్యవసాయ అధికారి తెలిపారు .సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని.... నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామనారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, భూపాల్, రైతులు నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పాట్లు

- మహమ్మద్ నగర్ రైతు వేదికలో రైతుల ఆందోళన
- నచ్చజెప్పిన ఎస్సై రంజిత్ రెడ్డి
- సీరియల్ ప్రకారం ఇవ్వడం లేదని రైతుల ఆవేదన



**కౌడిపల్లి ఆగస్టు 22 (సిరి న్యూస్) :** మండల పరిధి మహమ్మద్ నగర్ రైతువేదికలో శుక్రవారం యూరియా కోసం టోకెన్లు పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో అందజేశారు. దీంతో రైతులు ఒక్కసారిగా ఆధార్ కార్డులతో రైతు వేదిక వద్ద చేరుకొని సీరియల్ ఉండడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది ఒక్కసారిగా రైతులు కౌంటర్ వద్దకు చేరుకొని అలజడి చేయడంతో స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి సిబ్బందితో రైతు వేదిక వద్దకు చేరుకొని రైతులకు నచ్చచెప్పి సిరియల్ ప్రకారం టోకెన్లు అందజేశారు. దీంతో పిఏసిఎస్ లోకి వచ్చిన 560 బస్తాలు ఒక్క గంట వ్యవధిలో అయిపోగా కొంతమంది రైతులు నిరాశగా వెనుదిరిగారు. ఆరుగాలం శ్రమించే రైతులకు అడగడు నా కష్టాలేనా అని రైతులు వాపోయారు..